నిజామాబాద్ | కామారెడ్డి



వార్త

## తడి, పొడి చెత్తపై అవగాహన



**బాన్సువాడ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ కాలనీ వసులకు తడి చెత్త పొడిచితపైట్కట్క అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ ఆదర్శంగ్గా తీచిదిద్దే చర్య లో భాగంగా కాలనీలు ప్రజలు ప్రతిరోజు పరిశుభ్రతను పాటించాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది . చెత్త బుట్టిలను పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్, పట్టణ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్, ఈకార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ అహ్మద్, వార్డు స్పెషల్ ఆఫీసర్ సుధీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ హన్మాండ్లు, ఆర్పీ వినోద తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతి



**ఇందల్వాయి, ప్రభాతవార్త**

మండలంలోని గౌరారం గ్రామం స్టేజి వద్ద తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతిని గౌరవరం సర్పంచ్ లక్ష్మి గోపి పూలమాలలు వేసి పోలీస్ కృష్ణయ్య హమారా హే అని నినాదాలు చేశారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య త్యాగాన్ని మేము మర్చిపోలేము అని ముదిరాజ్ బిడ్డగా మాలో ఆయన ఆశయాలు కదులుతూనే ఉంటాయని ఆయన అన్నారు తెలంగాణ పట్ల ఆయన చేసిన త్యాగాన్ని మేము మర్చిపోలేము అని మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గోపాల్ అశోక్ శ్రీధర్ ఎర్ర రాజేందర్ మరి ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యాలయాల చుట్టూ హానికరమైన కోనో కార్పస్ మొక్కలు



**నందిపేట్ ప్రభాతవార్త డిసెంబర్ 1**

ప్రభుత్వం కోనో కార్పస్ మొక్కలు నాటకుడదు వాటిని తీసివేయలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తెలియజేసిన నందిపేట్ మండల రైతు వేదిక,ఎంపీడీవో,తహశీల్దార్ ఈ మూడు కార్యాలయాల చుట్టూ గతంలో కోనో కార్పస్ మొ క్కలను హరితహారం పథకంలో భాగంగా నాటడం జరిగింది, కార్యాలయాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తుం టారు. ఇటీవల పర్యావరణ శాస్త్రవేత్తలు ఇవి హానికరమని వీటి వల్ల శ్వాస కొస వ్యాధులు,అలర్జీ,ఆస్తమా వంటివి వస్తాయి అని వీటి వల్ల పర్యావరణకు కూడా హాని జరుగుతుంది అని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కెద్రాలకు లేఖలు రాసిన అధికారులు మాత్రం మొక్కలు తీసివేయకపోవడం శోచనీయం.

## మడెల్ రాజు, ఇధమ్మ ఉత్సవాలను విజయవంతం చేయండి

**బాన్సువాడ రురల్ ప్రభాతవార్త**



మండలంలోని ఇబ్రాహీంపెట్ గ్రామంలో ఈనెల 4 నాడు నిర్వహించే మడెల్ రాజు, ఇధమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని రజక సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు చాకలి శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎడులాగే ఈ ఏడు కూడా తమ కుల దైవం అయిన మడెల్ రాజు,ఇధమ్మ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సంఘం సభ్యులు అందరూ సహకరించాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం బోనాలతో ప్రారంభమై,యజ్ఞం,పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానంతో ముగుస్తుందని తెలిపారు.

## గంగాదేవి గుడి నిర్మాణానికి జడ్పిటిసి విరాళం

**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

మండలంలోని కేశ్ పల్లి గ్రామ గంగపుత్ర సంఘం సభ్యులకు గంగాదేవి గుడి నిర్మాణాని కొరకు రూ,10,000 రూపాయల నగదును విరాళంగా ఇచ్చిన జడ్పిటిసి తనుజ శ్రీనివాస్, ఈ నగదును సర్పంచ్ మైదం మహేశ్వర్ , చేతుల మీదుగా గంగపుత్ర సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కి గంగపుత్ర సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ గంగాధర్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాటకర్ల దేవెష్ , టిఆర్ఎస్ నాయకులు భూమన్న, చిన్న భూమన్న, పోతన్న, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలోని జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన లయన్ నివేదన్ గుజరాతి మాతృమూర్తి అయిన కీర్తిశేషులు గుజరాతి గంగామణి 5 వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు ,ఫౌండేషన్ ప్రతినిదులు ,మిత్రులు ఘనంగా నివాళులు అర్పించి, 2 నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది అనంతరం నిరుపేదలకు ,యాచకులకు పండ్లు మరియు బ్లాంకెట్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆర్మూర్ మాజీ సర్పంచ్ కోంగి సదాశివ్ మాట్లాడుతూ అమ్మ పేరిట ఫౌండేషన్ ను స్థాపించి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల నివేదన్ కు అభినందనలు తెలిపినారు.మరియు జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ గత 5 సంవత్సరముల నుండి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తునానని మరియు రానున్న రోజుల్లో మరిన్ని సేవా



కార్యక్రమాలు చేస్తానని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో రోటరీ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డి జె దయానంద్ , దాచేపల్లి సంతోష్ ,బెల్దారి శ్రీనివాస్, దోండి నారాయణ్ వర్మ , బాలకిషన్,నసీరుద్దీన్, డి జె జైనంధ్, విశాల్, అరవింద్, కుటుంబ సభ్యులు గుజరాతి,గీత ,డి జె హేమలత , డి జె సులోచన , నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆర్మూర్ నెంబర్ వన్

- చరిత్రలోనే ఎన్నడూ లేనంత ప్రగతి
- మరో రూ.23.75 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ.2 కోట్లతో ఆర్మూర్ టూరిజం
- గుండ్లచెరువు లో ఐలాండ్, బోటింగ్
- "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో పీయూసీ ఛైర్మన్ ఆశన్నగారి జీవన్ రెడ్డి
- ఆర్మూర్ పట్టణ ప్రగతి పై సమీక్ష



**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణం అభివృద్ధిలో ఫస్ట్. చరిత్రలోనే ఎన్నడూ లేనంత ప్రగతి పనులు కొనసాగుతు న్నాయని పీయూసీ ఛైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్మూర్ పట్టణంలో నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉదయం పలు వార్డుల్లో పర్యటించిన జీవన్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూల మాలలు, శాలువాలతో పలు ప్రజా సంఘాల పెద్దలు జీవన్ రెడ్డిని సత్కరించారు. "జై జీవనన్న, జైజై కేసీఆర్, జై తెలంగాణ" నినాదాలతో ఆర్మూర్ పట్టణ వీధులు మారుమోగాయి ఆయన వార్డు వార్డు కలియ తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతీ ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 'అమ్మా బాగున్నారా అంటూ మహిళలను పలకరించారు. మీకు మిషన్ భగీరథ మంచినీళ్లు వస్తున్నాయా, నీళ్ల ట్యాంకులను ఎప్పటకప్పుడు పరిశుభ్రం చేస్తున్నారా, పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న మహిళలలతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరికీ పెన్షన్లు వస్తున్నాయా, ఎవరిస్తున్నారు అని ప్రశ్నించగా వస్తున్నాయని, కేసీఆర్ ఇస్తున్నారని వారు చెప్పారు. కేసీఆర్ మీ ఇంటి పెద్ద కొడుకు అని జీవన్ రెడ్డి అనగా మహిళలంతా అవును అంటూ చప్పట్లు కొడుతూ మీరు చిన్న కొడుకులా మమ్మల్ని చూసుకుంటున్నారని చెప్పారు. దారి పొడవునా ఎదురైన మహిళలతో ఆయన మాట్లాడి మీకు పెన్షన్లు వస్తు న్నాయా?, కళ్యాణ లక్ష్మీ పథకం డబ్బులొస్తున్నాయా? అని అడిగారు. ఇండ్లపై నుంచి విద్యుత్ తీగలు పోకుండా విద్యుత్ లైన్లు సురక్షిత ప్రాంతాలకు మార్చడానికి ఎన్ని స్తంభాలు కొత్తగా కావాలో అన్ని సమకూరుస్తామన్నారు. రోడ్లపై ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను వేరే చోటుకు షిఫ్ట్ చేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులను కోరారు. పెర్కిట్ చెరువు, రెడ్డిచెరువుల్లో వెంటనే కాలుష్యానివారణ చర్యలు చేపడతామన్నారు. ఇరిగేషన్ శాఖాధికారులు వెంటనే బాద్గుణ, కలివేద, పెర్కిట్ తదితర ప్రాంతాల్లో 15 వందల ఇండ్ల స్థలాలు గుర్తించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తే మూడు లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయించి ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు. మోడ్రన్ ధోబీ ఘాట్, గుండ్లచెరువు టూరిజం అభివృద్ధి పనులు, వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల మంజూరు తదితర అంశాలపై జీవన్ రెడ్డి ప్రజల సమక్షంలోనే మంత్రి కేటీఆర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి వారి ఆమోదముద్ర తీసుకున్నారు. టీచర్స్ కాలనీలో తమ కులసంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని, తమ కాలనీలో ప్రమాదకరంగా మారిన కరెంట్ స్తంభాలను తొలగి ంచాలని వడ్డెర కుల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆర్మూర్ పట్టణ ప్రగతి పై అధికారులతో జరిగిన సమీక్ష లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల వ్యయంతో ఆర్మూర్ పట్టణంలో సిద్ధుల గుట్ట ఘాట్ రోడ్డు, ఆలూరు, ఆర్టీసీ బైపాస్ రోడ్లు, అంబేద్కర్ చౌరస్తా అందాలు, డివైడర్లు, అన్ని కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు, ఆర్మూర్ పట్టణమంతా రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. మరో రూ.23.75 కోట్ల రూపాయలు ఈ రోజే మంజూరు చేయడానికి మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, ఈ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని జీవన్ రెడ్డి ప్రకటించారు. పిల్లలు, ఫ్యామిలీలకు ఆహ్లాదకరమైన విహారానికి ఆర్మూర్ టూరిజం అభివృద్ధిలో భాగంగా 365 రోజులూ నీళ్లు ఉండే గుండ్ల చేరువులో రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఐలాండ్ నిర్మాణంతో పాటు బోటింగ్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొంటూ ఈ నిధులలో కోటి రూపాయలు పర్యాటక శాఖ భరిస్తుండగా మిగిలిన కోటి రూపాయలను తాను సమకూరుస్తున్నానని వెల్లడించారు. గుండ్లచెరువు ట్యాంక్ బండ్, బోటింగ్, సిద్ధులగుట్ట తదితర ప్రాంతాలు ఆర్మూర్ ప్రజలకు ఉపయోగపడే మంచి టూరిజం స్పాట్లు అవుతాయన్నారు. పట్టణంలో చేపట్టిన మరో 365 పనులు మిగిలి వున్నాయన్నారు. వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో పాటు మునిసిపాలిటీలో ఉన్న మరో 45మంది అధికారులు ముందుకు వచ్చి తాము తలో రెండు మూడు పనులు పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామనడం అభినందనీయమన్నారు. అంగడి బజారు రోడ్డు నిర్మాణ బాధ్యతను డీఈ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ బాధ్యతను ఏఈ, వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం బాధ్యతలను ఆర్ డీవో, ఎమ్మార్వో తీసుకొని మూడు నెలల్లోగా పూర్తి చేయిస్తామని చెప్పారని జీవన్ రెడ్డి తెలిపారు. మునిసిపల్ కమిషనర్ పర్యవేక్షణలో అంగడిబజారులోని రైతు బజారులో 72 షాపుల నిర్మాణం పూర్తయిందని ఆయన పేర్కొంటూ ఈ రైతు బజారులో మరో 30 నుంచి 40 షాపుల నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. కాగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు, అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల చెంతకు చేరితేనే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో తనతో పాటు పాల్గొన్న అధికారులకు,ప్రజా ప్రతినిధులకు జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నమస్తే నవనాథపురం కార్యక్రమంలో ఆర్మూర్ మునిసిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, వైస్ చైర్మన్ మున్ను ,అన్ని వార్డుల కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## పేదలకు నిస్వార్థ సేవ అభినందనీయం

### ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణ పేదలకు నిస్వార్థంగా సేవలు అందించడం అభినందనీయం అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పేర్కొన్నారు . ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఎదురుగా ఆదర్శ బుక్ స్టాల్ సమీపంలో మార్కెట్ యార్డ్ గోడకు ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను గురువారం ఆయన ప్రారంభించారు . ఆదర్శ మిత్రుల ఆధ్వర్యంలో నల్లగొండ రాజేందర్ గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ గురించి నిర్వాహకులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి వివరించారు. మన ఇళ్ళలో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బుక్స్, ఫుట్ వేర్, చిన్న పిల్లల బొమ్మలు, బుక్స్, బెడ్ షీట్స్ ఇక్కడ ఇచ్చి వెళ్తే వాటి అవసరం ఉన్న పేదలు ఉచితంగా తీసుకెళ్ళి ఉపయోగించుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ మిత్రులను అభినందించారు . పట్టణంలో ఉన్న నిరుపేదలు ఈ వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను ఉపయోగించుకోవాలి అని సూచించారు. ప్రతీ ఒక్కరూ పేదల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అతిక్, ఆదర్శ మిత్రులు సంగేశ్వర్, రాజేందర్ గౌడ్, సీహెచ్ పవన్, వెంకట గిరి, రణవీర్, విద్యా సాగర్, జగన్, పవన్, ప్రభు, మురళి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పండిత్ పవన్, ప్రేమ్, సంజయ్ సింగ్ బబ్లూ, పూజ నరేందర్, అయ్యప్ప శ్రీనివాస్, కొంగి సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ కిష్టయ్యకు సిపిఐ నివాళి

**బాన్సువాడ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్‌కు సిపి ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులు అర్పించారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహనికి సిపిఐ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఆయన త్యాగాన్ని కొనియాడారు . ఈ సందర్భంగా సిపిఐ. నియోజకవర్గం ఇంచార్జి దుబాస్ రాములు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతిని తెలంగాణ ఏర్పాటు కొరకు తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కిష్టయ్య ముదిరాజ్ అని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ సురేష్ పోశెట్టి హనుమాన్లు మొగులయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి కిట్‌ల పంపిణీ

**బాల్కొండ, ప్రభాతవార్త**



బిపి,షుగర్ వ్యాధి గ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఎన్.సి.డి కిట్లను బాల్కొండ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శృతి స్థానిక సర్పంచ్ సునీత,ఉప సర్పంచ్ షేక్ వహాబ్ లతో కలిసి బుధవారం వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెల మధుమేహం, అధిక రక్తపోటు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా సరఫరా చేసే మందు గోలీలను ఎన్.సి.డి కిట్‌లలో భద్రపరచుకొని క్రమం తప్పకుండా వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య,వార్డు మెంబర్లు పిల్లేండ్ల శివ ప్రసాద్.సయ్యద్ రియాజ్ అలీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు

**బాన్సువాడ డిసెంబర్ 1 ప్రభాతవార్త**



తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని గురువారం బాన్సువాడ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని పిసిసి అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బాన్సువాడ అసెంబ్లీ ఉపఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి %ఢ% ఉమ్మడి వర్ని మండల మాజీ ఎంపీపీ సంగెం శ్రీనివాస్ గౌడ్ , పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి శాలువాతో శ్రీనివాస్ గౌడ్ ని సన్మానించారు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలపేతం చేయాల చేయాలని సూచించారు.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2011 ఉప ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు మంచి ఓట్లు వచ్చాయని ఆరోగ్యం బాగలేక కొన్ని రోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నానని ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వములో పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో శేశుగారి భూంరెడ్డి పాల్గొన్నారు.

## కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

**మెండోరా ప్రభాతవార్త**



నివారణకు చర్యలు చేపట్టాలి అని జిల్లా వ్యవసాయ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్ తెలిపారు. మెండోరా లో క్షేత్ర సందర్శన లో భాగంగా పలు సూచనలు చేసారు. ప్రస్తుతం మండలం లోనే కాకుండా జిల్లాలో మొక్క జొన్న విస్తీర్ణం సాధారణం కన్నా ఎక్కువగా సాగు అవుతుంది. కత్తెర పురుగు ఆశించిన చో సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి అని సూచించారు. కత్తెర పురుగు తొలి దశలో వేపనూనె 5%ఎశ్రీ%/లీటర్ నీటికి కలుపుకుని పిచికారీ చేసుకోవాలి. తరువాత దశలో ఏమామెక్టిన్ బెంజోఎట్ 0.4%స్రతీ%/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి లేదా క్లోరాంట్రోనిలిప్రోలే 0.3%ఎశ్రీ%/లీటర్ నీటికి కలుపుకుని మొక్క మొగి తడిచే విధంగా సాయంత్రం వేళలో పిచికారీ చేసుకోవాలి లార్వా పెద్దదిగా ఉన్నట్లయితే థాయోడికేర్బ్100%స్రతీ%ంతవుడు 10%ఎస్ర%ంబెల్లం 2కేజీ కలుపుకుని విషపు ఎరలు తయారు చేసుకొని సాయంత్రం వేళలో పొలం లో చల్లుకోవాలి. అంతే కాకుండా లింగాకర్షక బుట్టలు ఎకరానికి 10 ఏర్పాటు చేస్కునచో మగ పురుగులు ఉధృతి తగ్గించుకోవచ్చు.కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ఇందల్వాయి, ప్రభాతవార్త**



ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో సిరిముక్కుల గంగవ్వ (65) అనే వ్యక్తి మరణించడంతో మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తము పదివేల రూపాయలు వారికి ఆర్థిక సహాయం అందించారు మాజీ ఎంపీపీ ప్రజల్లో మనిషిగా ప్రజల బాగోగులు తెలుసుకొని వారికి సహకరిస్తున్నందుకు ఇందల్వాయి ముదిరాజ్ సంఘ సభ్యులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముచ్చగోపాల్ నుండి రవి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళి

**బాన్సువాడ టౌన్ ప్రభాతవార్త**



కాన్సెప్ట్ చేస్తాయకు గురువారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి దశలు తన రివాల్ వార్ తో ప్రాణాలు తీసుకున్న గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి, కొర్ల పోతు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి ,కౌన్సిలర్ లింగమేశ్వర్ ముదిరాజ్ కులస్తులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ

**నందిపేట్ ప్రభాతవార్త:**



నందిపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బద్గుణ సాగర్ కూతురు సౌమ్య డిగ్రీ మొదటి ఏడాది చదువుతూ ఇంటి దగ్గర బట్టలు కుట్టడం వంటివి చేస్తుంది అని తెలుసుకున్న రజక సంఘము అధ్యక్షుడు కుంటల గవాస్కర్ సామాజిక సేవకుడు 3వ వార్డు సభ్యుడు మన్నూర్ భూమేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మన్నూర్ భూమేష్ నూతన కుట్టు మిషన్ ను కొనుగోలు చేసి స్వయంగా సౌమ్య ఇంటికి తీసుకొని వెళ్లి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కుట్టుమిషన్ ఇప్పించిన గవాస్కర్ మన్నూర్ భూమేష్ కి కృతజ్ఞత తెలియజేసింది.

## కేవైసీపై అవగాహన



**ఇందల్వాయి, ప్రభాతవార్త**
ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పీఎం కిసాన్ లబ్ధి పొందుకుంటున్న అభ్యర్థులకు కేవైసీ చేయడం జరిగింది కేవైసీ చేసుకుని ఎడల డబ్బులు ఆగిపోతాయని ఏవో ప్రవీణ్ అన్నారు పీఎం కిసాన్ డబ్బులు పొందు కుంటున్న ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ ఉప సర్పంచ్ రాములు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**బిచ్కుంద ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని చిన్న దడిగి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెకు కులను ఎంపీపీ అశోక్ పటేల్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ తో పాటు జడ్పిటిసి భారతి రాజు బిచ్కు ంద మండల తెరాస అధ్యక్షుడు వెంకట్రావు దేశాయ్ గ్రామ సర్పంచ్ అనిత విట్టల్ రెడ్డి ఎంపీటీసీ సుశీల సహ దేవ్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుగు హను మంత్ రెడ్డి మాజీ సర్పంచ్ పానాది నారాయణ గ్రామ జనరల్ సెక్రెటరీ మాజీ పార్టీ ప్రెసిడెంట్ పోచయ్య గ్రామ పెద్దలు కత్తిగామా కృష్ణారెడ్డి బాల్ రెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ




**బోధన్,డిసెంబర్01 ప్రభాతవార్త :**
డిసెంబర్1 ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 విద్యార్థులు కో ఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని కళాశాల ప్రదానోధ్యాపకురాలు నిఖత్ కౌసర్ చేతుల మీదుగా ప్రారంభించారు. జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ, నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, సాజిద్, శ్రీనివాస్, మోసిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలామృతం ప్యాకెట్లు పంపిణీ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గురువారం మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయరి సాయిరెడ్డి చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించే బాలామృతం ప్యాకెట్లను చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. బాలామృతం వల్ల పిల్లలలో ఎదుగుదల ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు శిక్షణ శిబిరం

**బోధన్,డిసెంబర్01**



**ప్రభాతవార్త :**
పోలీస్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయ డం జరిగిందని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ ఇన్స్పె క్టర్, పోలీస్ సిబ్బంది నియమకాలకు సంబంధించి రాత పరీక్ష లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు, బోధన్ శాసనసభ సభ్యుడు మహమ్మద్ షకీల్ అమెర్, ఆయన సతీమణి అయేషా ఫాతిమా ఆధ్వర్యంలో డిసెంబర్ 3న ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉదయం 5.30ని.లకు బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ ఆట మైదానంలో మోడల్ మాక్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# శిథిలావస్థలో పిట్లం ఆర్టీసీ బస్టాండ్





**పిట్లం, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ అధ్వాన్నంగా తయారయింది. ప్రయాణికులే మా సంస్థకు నిధి వారిని గౌర వించడం మన విధి అంటూ గొప్ప గొప్ప సామె తలు రాస్తున్న ఆర్టీసీ అధికారులు పిట్లం బస్టాండ్ లో త్రాగునీటి సౌకర్యం లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కంట్రోలర్ లేక ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితుల్లో ప్రయాణికులు. బస్టాండ్ ప్రాంగణం శిథిలావస్థకు చేరి భవనం పైకప్పు పెచ్చులు ఊడిపోతున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు మాత్రం తమ కేమీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో శుభ్రం చేసేవారు లేక పోవ దంతో చెత్తా చెదారంతో నుండి దుర్గంధ భరి తంగా మారిన పరిస్థితి ఇప్పటికైనా ఆర్టీసీ అధి కారులు కంట్రోలర్ ను నియమించి తాగునీటి సౌకర్యం కల్పించాలని. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి పర్యటనను అడ్డుకుంటాం

**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం లో గతం నుండే మూడు 30 పడకల ఆసుపత్రులు ఉన్నాయి. మద్నూర్ మండలంలో 2004 లోనే ముపై పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందని కానీ ఏ ఒక్క హాస్పిటల్లో కూడా రెగ్యులర్ డాక్టర్లు గాని మౌలిక సదుపాయాలు లేవు. మంత్రిగారి పర్యటన 3-12-22 తేదీ లోపు రెగ్యులర్ డాక్టర్లను మరియు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇస్తేనే ఆయన ఇక్కడ పర్యటన చేయాలి లేకపోతే భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఈ పర్యటన అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ కృష్ణ పటేల్ రౌత్వర్, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ తుకారం, ఓబీసీ మోర్చా కాంస్టెన్సీ కన్వీనర్ తులా సంతోష్ ,మండల జనరల్ సెక్రెటరీ పాల్గొన్నారు.

### కువైట్‌లో చిక్కుకున్న 8 మంది జిల్లావాసులను..

# క్షేమంగా ఇంటికి చేర్చిన కోటపాటి



**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**
నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, ఆర్మూర్, సిరికొండ, వేల్పూర్ మండలాలకు చెందిన ఎనిమిది మంది యువకులు బతుకుదెరువు కోసం కువైట్ దేశానికి ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో మేకల సంజీవ్ గ్రామం సిరికొండ మండలం మరియు కువైట్ లో ఒడ్డినేని మహేష్ గ్రామం మేడిపల్లి జగిత్యాల జిల్లాకు చెందిన ఏజెంట్లు మాయమాటలు చెప్పి కువైట్ కు తీసుకొని వెళ్లి హొటల్లో వెయిటర్ పని అని చెప్పి కాకుండా ఎడారిలో షెడ్ల నిర్మాణం కూలీలుగా పెట్టి విపరీతమైన ఎండలో పెద్ద తేళ్ల మధ్య పనిలో చేర్పించారు. ఒంటెలు పావురాలు గొర్రెలకు మేత వేయడం లాంటి కష్టమైన పనులు అప్పగించి రోజుకు 15 గంటలు పనిచేయించడం తో బెంబేలెత్తిన యువకులు ఇంటికి పంపించమని అక్కడి యజమానితో మొం పెట్టుకున్నారు కపిల్ ఎట్టి పరిస్థితుల్లో పంపేది లేదు అని తెగేసి చెప్పాడు పంపించిన ఏజెంట్లు తప్పించు కున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు కు తమ దీన పరిస్థితిని వీడియోలు తీసి పంపి తమను ఏ విధంగా నైనా ఇండియాకు రప్పించాల్సిందిగా వేడుకోవడం జరిగింది. కోటపాటి వెంటనే స్పందించి కువైట్ లో గల్ఫ్ కార్మికుల పక్షాన స్వచ్ఛంద సేవ చేస్తున్న గంగుల మురళీధర్ రెడ్డి నీ, ఎన్నారై సెల్ అధికారి చిట్టిబాబు ను సంప్రదించారు. తమ జిల్లా వాసులను ఏ విధంగానైనా ఇండియాకు పంపడానికి సహాయం చేయవలసిందిగా కోరారు మురళీధర్ రెడ్డి అక్కడి ఎంబాసి అధికారులను యజమానిని ఒప్పించడం వలన గురువారం నాడు 1-30 గ" లకు 8 మంది క్షేమంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. కోటపాటి మరియు మురళీధర్ రెడ్డిలు స్వయంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వెళ్లి బాధితులను రిసీవ్ చేసుకున్నారు. శంషాబాద్, హైదరాబాద్ చేరుకున్న బాధితులు కోటపాటికి , మురళీధర్ రెడ్డి మరియు దాసరి సందీప్ ల కు ధన్యవాదాలు తెలిపారు. కోటపాటి ఎయిర్ పోర్ట్ లో మాట్లాడుతూ అభం శుభం తెలియని, అమా యకులను పక్క వర్క్ పర్మిట్ ఉంటేనే విదేశాలకు పంపి ాల్సిందిగా ఏజెంట్లను హెచ్చరించాడు, ఎన్ని మంది బాధి తుల దగ్గర 9 లక్షల పైగా ఏజెంట్లు వసూలు చేశారు. వారు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలి లేదా తీవ్ర పరి మాణాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఏజెంట్లను హెచ్చ రించారు. తన విన్నపాన్ని మన్నించి బాధితులకు రక్షణ కల్పించి ఇండియాకు చేర్చిన గంగుల మురళీధర్ రెడ్డికి మరియు చిట్టిబాబు లకు కోటపాటి నరసింహం నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

- కేసీఆర్ తోనే ఆర్మూర్ వందపడకల ఆసుపత్రి
- ఈ దవాఖాన ద్వారా ఊరూరికీ చేరువైన వైద్యం
- ఇప్పటికే 22,670 మందికి ఉచిత ప్రసవాలు
- ఒక్క నవంబర్‌లోనే 310 డెలివరీలు
- ఆర్మూర్ ఆసుపత్రిలో జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ
- ప్రతీ వార్డుకెళ్లి వైద్య సేవలపై ఆరా
- రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే
- డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు పై హెల్త్ మినిష్టర్ హరీష్ రావుకు ఫోన్
- సిబ్బంది కొరత తీర్చాలని వైద్య శాఖ అధికారులకు వినతి
- కేసీఆర్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి







**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్1**
తమ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ వంద పడకల ఆసుపత్రిలో జీవన్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని ప్రతీ వార్డుకెళ్లిన ఆయన రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రోగులతో మాట్లాడి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పని తీరుగురించి అడగగా వారు బాగా పనిచేస్తున్నారని చెప్పారు. ఆసుపత్రికి మంజూరైన డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు పై జీవన్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఫోన్ చేసి వారం రోజుల్లోగా డయాలిసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఆసుపత్రిలో వసతులు, సమస్యల గురించి ఆయన డాక్టర్లతో మాట్లాడారు. కిచెన్ షెడ్, స్ట్రీట్ లైట్స్, పెయింటింగ్, గ్రీనరీ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ ఆసుపత్రికి లో 35 మంది సిబ్బంది, 15 మంది డాక్టర్లు కావాలని కోరుతూ ఆయన వెంటనే రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీర్చాలని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. కాగా జీవన్ రెడ్డి అన్ని వార్డులు తిరిగి ప్రసూతి అయిన మహిళలతో మాట్లాడి సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగారు. ఆసుపత్రిలో సౌకర్యాలు బాగున్నాయని మహిళలు ఎమ్మెల్యే వద్ద సంతోషం వెలిబుచ్చారు. ఒక్క నవంబర్ నెలలోనే 310 ఉచిత ప్రసవాలు జరిగాయని ఆసుపత్రి డాక్టర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల ప్రజలు ఒక కోటి 50 లక్షల రూపాయలు లబ్ధి పొందారని డాక్టర్లు చెప్పారు. దీనిపై స్పందించిన జీవన్ రెడ్డి నవంబర్ లో 310 ఉచిత డెలివరీలు చేసిన సందర్భంగా ఆసుపత్రి వైద్యులను, సిబ్బంది ని అభినందించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ దయతోనే ఆర్మూర్ వందపడకల ఆసుపత్రిగా మారిందన్నారు. కేసీఆర్ 2014 జూన్ లో ఆర్మూర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్రమైన తరువాత మొట్టమొదటి వంద పడకల ఆసుపత్రిగా ఆర్మూర్ ను ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఈ దవాఖాన వంద పడకలకు అప్ గ్రేడ్ అయిన తరువాత ఊరూరికీ వైద్యం చేరువైందన్నారు. ఇక్కడ ఇప్పటికే 22,670 ఉచిత ప్రసవాలు జరిగి ఒక్కో తల్లికి 50వేల రూపాయల చొప్పున ఖర్చు తప్పిందన్నారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే ఎక్కడా లేవన్నారు. మహిళలకు అన్ని దశల్లో అన్న లా, మేనమామ లా,తాత లా అండగా నిలుస్తున్న కేసీఆర్ దార్శనికుడైన పాలకుడన్నారు. కేసిఆర్ కిట్ అంటే ప్రసవ సమయంలో ఇచ్చి చేతులు దులుపుకునేది కాదన్నారు. తల్లికి చీరె, పుట్టిన బిడ్డకు బట్టలు,పిల్లల కోసం జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఆరోగ్య సామాగ్రి, ఆట వస్తువులు, దోమల తెర వంటి వాటితో శిశు రక్షణకు ఇస్తున్నదే కేసీఆర్ కిట్ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. 6 నెలల గర్భవతి నుంచి 3 నెలల బాలింత వరకు ఆమెకు ఆర్థికంగా అండగా ఉండేందుకు 12 వేల రూపాయలు ఇస్తూ, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు ఇస్తున్న ప్రభుత్వ మిదన్నారు. దీనివల్ల 10 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. ఆర్మూర్ ఆసుపత్రిలో మరిన్ని అత్యాధునిక సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, వైస్ చైర్మన్ మున్ను , అన్ని వార్డుల కౌన్సిలర్లు, డాక్టర్లు నాగరాజు, అమృత్ రెడ్డి, స్రవంతిలతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ క్రిష్టయ్యకు నివాళి



**ఎడపల్లి, ప్రభాతవార్త**
మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు కీర్తిశేషులు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 13వ వర్ధంతిని ఎడపల్లి మండల, జానకంపేట గ్రామ కమిటీ స్థాయిలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ జిల్లా అధ్యక్షుడు యాసాడ నర్సింగ్ ముదిరాజ్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ప్రాతి పదికన రాజకీయ పదవులు కేటాయించాలని, ముదిరాజ్ ల డిమాండ్లను, హక్కులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజ కీయ పార్టీలకతీతంగా ముదిరాజ్‌ల అర్థిక అభివృద్ధి కి తోడ్ప డాలని సూచించారు. మత్స్య సహకార సంఘాల్లో నిజామాబాద్ జిల్లా వేనుకంజలో ఉందని , వేంటనే అవసరమైన, అనువుగా ఉన్న చోట మత్స్య సంఘాల ను ఏర్పాటు చేయాలన్నారు. ఎడపల్లి మండల అధ్యక్షుడు పిస్క గంగా ప్రసాద్ మాట్లాడుతూ 1 డిసెంబర్ జానకంపేట శివారులోని అలీ సాగర్ చౌరస్తాలో పోలీసు కిష్టయ్య ఫోటో కు నివాళులు అర్పించి కిష్టయ్య విగ్రహ ఏర్పాటుకు సమిష్టి సహకారం అవసరమన్నారు. అలాగే ఎడపల్లి మండలం లో 8 గ్రామాల ముదిరాజ్ సంఘాల కు సంఘం భవనాలకు నిధులు కేటాయిస్తూ బోధన్ ఎమ్మెల్యే షకీల్ హామీ ఇచ్చారని త్వరలో వాటి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాసాడ నర్సింగ్ ముదిరాజ్ తెలంగాణ ముది రాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు, పిస్క గంగా ప్రసాద్ ముదిరాజ్ ఎడపల్లి మండల అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి శీల శ్రీనివాస్ ముదిరాజ్, జానకంపేట గ్రామ సర్పంచ్ సాయిలు, మాజీ సొసైటి చైర్మన్ విజయ్ కుమార్ గౌడ్, జానకంపేట ముదిరాజ్ సంఘం నాయకులు,కుల పెద్దలు, పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి మల్లాది రెడ్డి పర్యటన



**నస్రుల్లాబాద్ నవంబర్ 1 (ప్రభాతవార్త)**
మండలంలోని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు గురువారం రోజున బాన్సువాడ నియోజకవర్గం నాయకులు మల్లాది రెడ్డి మండలంలో పర్యటించినారు ఈ సందర్భంగా ఆయన ప్రజా పక్షం ప్రతినిధితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలా బూత్ స్థాయి కార్యకర్తలు పనిచేయాలని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు రానన్న ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గంపై కాషాయం జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు ఈ సందర్భంగా మండలంలోని నాచుపల్లి మిర్జాపూర్ అంకుల్ క్యాంప్ అంకుల్ గ్రామాలలో పర్యటించి గ్రామస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని పార్టీని బలోపతం చేసేలా ముందుకు సాగుతామన్నారు.

## రాజీవ్ ప్రమాద బీమా సభ్యత్వ కార్డుల అందజేత



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని భగిర్తిపల్లి గ్రామంలో గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగయ్యగారి నర్సింలు కాంగ్రెస్ పార్టీ రాజీవ్ ప్రమాద బీమా సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛ ందంగా తరలివచ్చి రాజీవ్ ప్రమాద బీమా సభ్యత్వ నమోదును చేయించుకున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం కృష్ణంరాజు,వడ్ల స్వామి,అశోక్,యాదగిరి, మాజీ సర్పంచ్ భాగయ్య, పోచయ్య, రాజు, వెంకటేష్,శంకరయ్య, నరేష్, మల్లేశం, కిష్టయ్య,పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి హెచ్చ రించారు. గురువారం తన కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాటా డుతూ జనవరి నుండి ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశామని, 31 లీటర్ల మద్యాన్ని, 11 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## పీఎం కిసాన్ లబ్ధిదారులు ఈకేవైసి చేసుకోవాలి

**రుద్రూర్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త**
పీఎం కిసాన్ లబ్ధిదారులు ఈకేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి అన్నారు. రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాల లోని పీఎం కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి రూ. 6000 చొప్పున 3 విడతల్లో పొందే రైతులు అందరూ ఈకేవైసి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే 70 శాతం రైతులు ఈకేవైసి చేసుకున్నారని మిగతా రైతులు దాదాపుగా ఇంకా 2,500 మంది ఈకేవైసి చేసుకోలేదని ఆయన తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డ్ తో పాటు దానితో లింక్ అయిన మొబైల్ నెంబర్ ను తీసుకెళ్ళి మీ సేవ సెంటర్ లో కానీ లేదా సంబంధిత ఏఈవో వద్ద కానీ ఈకేవైసి చేసుకోవాలన్నారు. ఇప్పటికీ 12 విడతల సాయం అందిందని 13 వ విడత డబ్బులు జమ కావాలంటే ఎవరైతే ఈకెవైసి చేసుకుంటారో వారి బ్యాంక్ కాతాలలో మాత్రమే డబ్బులు జమ అవుతాయని ఈకెవైసి చేసుకోని రైతులు 13 వ విడత డబ్బులను పొందాలని ఆయన తెలియజేశారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు




**మాక్లూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 01**
మాక్లూర్ మండలం దాస్ నగర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవన్ని" పూరస్కరించుకొని ఎయిడ్స్ మహమ్మారిపై ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని సరిత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూల నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య,అధ్యాపకుల బృందం రజిత, సంధ్యా, ప్రియదర్శిని, మాధురి,తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎన్ కంపెనీ మూసి వేసే వరకు ఉద్యమం ఆగదు




**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్ర శివారులో ఉన్న ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీని మూసి వేసే వరకు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫార్మా కంపెనీ వల్ల ఇటీవల చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామాలలో నీటి జలాలు కలుషితమై కాచాపూర్ లో పెద్ద ఎత్తున చేపలు చనిపోయాయని, ఈ విషయాన్ని రాష్ట్ర కాలుష్య నివారణ మండలి సభ్యులకు ఫిర్యాదు చేయగా, గురువారం హైదరాబాద్ కాలుష్య మండలి సభ్యులు ఫిర్యాదులుదారులను, కంపెనీ యజమానులను పిలిచి కాలుష్య నివారణ పై తీసుకుంటున్న చర్యల పట్ల కంపెనీ యజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఆయన వివరించారు. ఎంఎస్ఎన్ కంపెనీ ఇక్కడే కొనసాగితే ఐదు సంవత్సరాలలో కంపెనీ కాలుష్యం వలన మండలంలో పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పార్టీలకతీతంగా కంపెనీ మూసివేసేంతవరకు పోరాటాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్ వి డి సి అధ్యక్షుడు మహిపాల్, ఆయా గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని డీఏవో భాగ్యలక్ష్మి గురువారం రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల సమక్షంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక రైతు కిసాన్ క్రెడిట్ కార్డులకు దరఖాస్తు చేసు కోవాలని, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ రామచంద్రం, ఏ డి ఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి జోష్నా ప్రియదర్శిని,ఆయా బ్యాంక్ మేనేజర్లు, మాజి సర్పంచ్ నాగభూషణం గౌడ్, ఏ ఈ ఓ లు అఖిలేష్, వినోద్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## రికవరీ సొమ్ము ఇప్పించాలి



**ఎర్గట్ల ప్రభాతవార్త :**
మండలంలోని తొర్తి లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో అవకతవకలకు పాల్పడి గత నెలలో సస్పెండ్ అయిన తొర్తి బీపీఎమ్ ముని మానిక్యం సాయన్న నుంచి రికవరీ డబ్బులను ఇప్పించాలని బాధితులు గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తపాల అసిస్టెంటు సూపరిండెంట్ సురేఖ విచారణలో భాగంగా గురువారం తొర్తి గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలోని అన్ని రకాల ఖాతాలను తీసుకొని, ఖాతాల వారిగా విచారణ చేస్తున్నామని వీల్కెనంత త్వరలో బాధితులకు సొమ్మును ఇప్పిస్తామని తెలిపారు.

## అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్యాంకర్ సీజ్



**బోధన్,డిసెంబర్01 ప్రభాతవార్త :**
అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ట్యాంకర్ ను బోధన్ పట్టణంలో సీజ్ చేశారు. కర్ణాటక రాష్ట్రం నుండి బోధన్ ఆర్టీసీ బస్టాండ్ కు అక్రమంగా డీజిల్ ను దిగుమతి చేసుకుంటున్నారని, పేట్రోలియం అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ గుప్తా ఫిర్యాదు మేరకు గురువారం బోధన్ పట్టణంలో డీజిల్ ట్యాంకర్ వాహనాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు సీజ్ చేయడం జరిగింది. స్థానికంగా ఉన్న డీజిల్ కేంద్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవడంతో పెట్రోల్ పంపుల నిర్వాహకులకు నష్టం వాటిల్లుతుందని, అలాగే వాణిజ్య పన్నుల శాఖ కు పన్నుల రూపేణా, వచ్చే ఆదాయం కోల్పోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అక్రమంగా డీజిల్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రక్తదాతలకు పురస్కారాలు పంపిణీ

**ప్రభాతవార్త,ఇందల్వాయి:**
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉత్త టీవీమ రక్తదాతలను గుర్తించి వారికి పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి సునీత హాజరై మాట్లాడారు.ప్రభుత్వం నిర్వ హిస్తున్న ఎయిడ్స్ రోగ నిర్ధారణ పట్ల ప్రజలందరూ అవగాహనతో ఉండి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని సూచించారు. ఇందల్వాయి గ్రామానికి చెందిన ముత్యం నరేష్ కుమార్కు గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంబాద్ జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. చాలా సంవత్సరాల నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్న రక్తదాతలకు ప్రశంస పురస్కారాలను జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ ప్రోగ్రాం అధికారి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్తలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా రక్తదాతలంటే తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని, ఆపదలో ఉన్నవారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పురస్కారాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ద్వారా అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి పురస్కారాలు రక్తదాతలకు మరింత బాధ్యతను పెంచడమే కాకుండా సమాజంలో నిస్వార్థంగా సేవలు చేస్తున్న వారికి ఎంతగానో ప్రోత్సాహాన్ని అందజేస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, డిపిఎం సుధాకర్, డిఆర్పి సుధాకర్,జిల్లా జనరల్ ఆస్పత్రి అధికారి ఫాతిమారాజు, హెల్త్ వాలంటరీ సున్నం నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన లారీ అసోసియేషన్ సభ్యులు

**పిట్లం ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల ప్రజల చిరకాల వాంఛ అయినా 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన జుక్కల్ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండేకు లారీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అప్రోజ్అధ్యక్షులు కరీం, ఉపాధ్యక్షులు నవీన్, ఆసిఫ్, సలీం, రామకృష్ణ, హైమద్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత బర్తరఫ్‌కు బిజెవైఎం డిమాండ్

**నిజామాబాద్ సిటీ, ప్రభాతవార్త:**
బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. నగరంలోని నిఖిల్ సాయి చౌరాస్తాలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... లిక్కర్ స్కామ్ లో ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో మేరకు ఎమ్మెల్సీ కవితని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ అవినీతి చక్రవర్తిలా మారుతున్నారని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయని, త్వరలోనే జైలుకుపొక తప్పదని జోస్యం చెప్పారు. అవినీతికి పాల్పడితే సస్పెండ్ చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు కవితని సస్పెండ్ చేసి, తెరాస నుంచి బహిష్కరించాలని సవాల్ విసిరారు. అడ్డదారిలో వందల కోట్ల రూపాయలు సంపాదించి, అడ్డగోలు వ్యాపారాలు చేస్తూ, ప్రజలను మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. లేదంటే న్యాయం కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎర్రం సుదీర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమందు విజయ్ కృష్ణ, మందుల బాలు, ఉపాధ్యక్షులు నాగ సురేష్, శ్రీధర్ గౌడ్, ఐటీ సెల్ అధ్య క్షులు విపుల్ రావు, కార్యదర్శి గంగోనే లక్ష్మణ, అసెంబ్లీ కన్వీనర్లు చిరం జీవి, యోగేష్, రాజేష్, దినేష్, మండల ఆధ్యక్షులు సాయి కుమార్, శ్రీకాంత్, భగత్, ప్రశాంత్, ప్రణయ్, శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి రైతులు సహకరించాలి

**బోధన్, డిసెంబర్01**



**ప్రభాతవార్త :**
జాతీయ రహదారి నిర్మాణానికి రైతులు సహకరించాలని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ కోరారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో పంట పొలాలు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, జాతీయ రహదారి నిర్మాణానికి రైతులు సహకరించి, అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, సర్పంచ్లు నాగయ్య, శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ షకీల్, సొసైటీ చైర్మన్ జనార్దన్, కన్నె సాయిలు, సంజీవ్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం లారీ బోల్తా

**గాంధారి, ప్రభాతవార్త**
గాంధారి వైపు నుండి కామారెడ్డి వైపు వెళ్తున్న దాన్యం లారీ బోల్తా పడిన ఘటన గురు వారం గుడిమెట్ వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనలో డ్రైవర్ కు ఎటువంటి ప్రణాపాయం సంభవించలేదు.

## బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

**బోధన్, డిసెంబర్01 ప్రభాతవార్త :**
అంబేద్కర్ యూనివర్సిటీ స్థాపించి 40 సం.పూర్తి అయిన సందర్భంగా డిసెంబర్ 4న ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని లెర్నర్స్ స్టడీ సెంటర్ 104 లో మై లైఫ్ అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు రంగరత్నం, కో ఆర్డినేటర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ వ్యాస రచన పోటీలలో పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొనాలని కోరారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుతుందని వారు తెలిపారు.

## మహారాష్ట్ర విజ్ఞాన కేంద్రం పసుపు శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు

**ఆర్మూర్, ప్రభాతవార్త**
మహారాష్ట్ర హింగోలి జిల్లా తొండపూర్ కృషి విజ్ఞాన కేంద్రం పసుపు శాస్త్రవేత్తల అవగాహన సదస్సులో మెండోరా మండలం లోని రైతులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో రైతులకు పసుపు దిగుబడిపై సూచనలు కల్పించారు.

## ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ నాయకులు

**డొంకేశ్వర్ ప్రభాతవార్త**
హైదరాబాదు లో ఆర్మూర్ ఏంఎల్ఏ నిజామాబాద్ టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పీయూసి చెర్మెన్ జీవన్ రెడ్డిని డొంకేశ్వర్ టీ అర్ ఎస్ నాయకులు నాయకుడి చందు పొగరి సంజీవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి డొంకేశ్వర్‌లో రెండు మైనార్టీ సంఘ భావనలు ఇతర కుల సంఘా భవనాలు కు నిధులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి సాను కూలంగా స్పందించిన ఎం ల్ ఏ జీవన్ రెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఏంఆర్ఓను కలిసిన నాయకులు

**డొంకేశ్వర్ ప్రభాత వార్త,:**
డొంకేశ్వర్ మండలం దత్తపూర్ కి చెందిన నాయకులు నూతన గా ఏర్పడిన డొంకేశ్వర్ మండల ఎంఆర్ఓ రవీందర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో.దత్తాపూర్ ఉప సర్పంచ్ దిలీప్, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, ఎన్న రాజు, సుంకరి రాజు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**బాన్సువాడ రూరల్ ప్రభాతవార్త**
కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ వెంకటరమణ. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయ కులు ప్రభుత్వం అమలు పరస్తున్న మేలు ప్రకారం విద్యా ర్థులకు నాణ్యమైన రుచికరమైన వంటలు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్న తీరుపై సర్పంచ్ సంతోషం వ్యక్తపరిచారు. ఈ పరిశీలన కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ,ఉప ద్యాయులు, పాఠ శాల ఉద్య కమిటీ చైర్మన్ విద్యార్థులు కలిసి సహపక్తి భోజనం చేయడం జరిగింది. వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో నర్సింగ్ రావు రాజు, విజయ లక్ష్మి, సౌజన్య, చెందర్, ప్రసాద్, అంజయ్య, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం పోచారం భాస్కరుడు

**బాన్సువాడ ప్రభాతవార్త**
బాన్సువాడ నియోజవర్గ నిరుద్యోగ యువతకు పోచారం భాస్కరుడు ఆదర్శంగా నిలుస్తున్నారు. పివిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఉద్యోగ పరీక్షలో అర్హత సాధించిన ఉద్యోగ ఆశా వాహులకు ముఖ్య , మీ అందరికోసం మన ప్రియతమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గా" శ్రీ" పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి చైర్మన్ గా" శ్రీ" పోచారం భాస్కర్ రెడ్డి దేహదారుఢ్య పరీక్షల కోసం రన్నింగ్,లాంగ్ జంప్,షార్ట్ పుట్ లకు వర్ని,బాన్సువాడ లలో ఏర్పాట్లు చేయడం జరిగింది.బాన్సువాడ కోచింగ్ సెంటర్ వాళ్లకు భారత్ గార్డెన్స్ వెనకాల శంబురెడ్డి అపార్ట్మెంట్ పక్కన వెంచర్ లోరుద్రూర్ కోచింగ్ సెంటర్ వాళ్లకు వర్ని మండల కేంద్రము వడ్డేపల్లి స్కూల్ గ్రౌండ్ లో మీకు సూచనలను చేయడానికి ప్రత్యేక సిబ్బంది మరియు పిటి టీచర్లు అందుబాటులో ఉంటారు.

# ధరణి వ్యవస్థను రద్దు చేయాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోడు భూములకు రైతులే హక్కుదారుగా ఉండాలని, ధరణి వ్యవస్థను రద్దు చేసేంతవరకు నిర్విరామంగా పోరాటం చేస్తామని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ఏబీ శ్రీనివాస్ అన్నారు . పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ నియోజకవర్గంలోని మండల కేంద్రంలో రైతులకు సరైన న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నాడు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పిసిసి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి తహెర్ బీన్ హందన్, పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ రాంగోపాల్ మాట్లాడుతూ రైతు సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచి రైతులకు లాభం చేకూర్చేలా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వారన్నారు. ధరణి పోర్టల్ వ్యవస్థతో కేవలం సీఎం కేసీఆర్, ఆయన కుటుంబీకులు,తెరాసా పార్టీ నాయకులకు మాత్రమే మేలు జరుగుతుందని తెలిపారు. ధరణి పోర్టల్ తో రైతు హక్కుదారు భూములను తప్పుదోవ పట్టిస్తున్నారని, టిఆర్ఎస్ పార్టీ అరాచకాలకు అడ్డాగా మారిందని పెద్దవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జీవన్, నందిపేట్ మండల అధ్యక్షుడు పెంట ఇంద్రుడు,



మక్లూర్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ దేగం ప్రమోద్, ఆర్మూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, ఆర్మూర్ టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె బబ్లు, ఆర్మూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, మంద మైపాల్, మందుల పోశెట్టి, తోపారం భగత్, అఖిల్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్‌డీఓ కార్యాలయానికి తాళం

- ఒలింపిక్ అసోసియేషన్ నిరసన
- స్టేడియం తరలించొద్దని డిమాండ్
- కాంగ్రెస్, బీ ఎల్ ఎఫ్ మద్దతు
- కలెక్టర్ హామీ

**(నిజామాబాద్ స్పోర్ట్స్, ప్రభాతవార్త)**
జిల్లా కేంద్రంలో కొత్త స్టేడియం నిర్మాణం చేసే వరకు, కోర్టు చౌరస్తాలోని స్టేడియం కూల్చి వేయొద్దని, డీఎస్డీవో కార్యాయం మరో చోటికి తరలించొద్దని, అకస్మాత్తుగా తరలిస్తే, క్రీడాకారుల శిక్షణకు ఆటంకం కలుగుతుందని, ఫలితంగా వారు క్రీడల్లో వెనకపడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలోని డీ ఎస్ డీ ఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య మాట్లాడారు. గత కొన్నేళ్లుగా కోర్టు చౌరస్తాలోని కలెక్టరేట్ గ్రౌండ్ లో క్రీడాకారులు శిక్షణ పొందుతున్నన్నారు. అన్ని రకాల క్రీడల శిక్షణకు ఈ గ్రౌండ్ నిలయంగా మారిందన్నారు. డీఎస్డీవో కార్యాలయం సైతం ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఫలితంగా క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. దీంతో ఇక్కడి నుంచే శిక్షణ ప్రారంభించి అంతర్జాతీయ, జాతీయ స్థాయి క్రీడాకారులు తయారయ్యారని దృష్టికి తీసుకెళ్లారు. వారిలో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్స్ నిఖత్ జరీన్, హసముద్దీన్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గుగులోత్ సౌమ్య వంటి వాళ్ళు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా అంతర్జాతీయ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని, ప్రస్తుతం చాలా మంది క్రీడాకారులు ఇక్కడే ముమ్మర శిక్షణ పొందుతున్నారని వివరించారు. ఈ పరిస్థితుల్లో అకస్మాత్తుగా స్టేడియం కూల్చి వేస్తే, ఈ క్రీడాకారులకు తీవ్ర నష్టం జరిగే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రీడాకారులు క్రీడల్లో వేనకపడిపోయే ప్రమాదం పొంచి ఉందని అభిప్రాయ పడ్డారు. క్రీడాకారుల పరిస్థితిని అర్థం చేసుకొని, కొత్త స్టేడియం నిర్మాణం పూర్తి చేసుకొని, క్రీడాకారులకు సంపూర్ణంగా అందుబాటులోకి వచ్చాకే ఇక్కడి నుంచి స్టేడియం తరలించాలని విన్నవించారు. క్రీడాకారుల మొర ఆలకించి, న్యాయం చేయాలని కోరారు. స్పందించిన స్టేడియం తరలించబోమని కలెక్టర్ నారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. పరిపాలన సౌలభ్యం లో భాగంగా కేవలం డీ ఎస్ డీ ఓ కార్యాలయం మాత్రమే తరలిస్తున్నామని స్పష్టం చేశారు. వీరి నిరసనలో కాంగ్రెస్ పార్టీ, బీఎల్ఎఫ్ నాయకులు లవంగ ప్రమోద్, దండి వెంకట్ పాల్గొని మద్దతు తెలిపారు. నిరసనలో ఒలింపిక్ అసోసియేషన్ నాయకులు భూమా గౌడ్, రాజా గౌడ్, ఖైసర్, పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ

**నసురుల్లాబాద్ నవంబర్ 30 (ప్రభాతవార్త)**
నసురుల్లాబాద్ మండల కేంద్రములోని బుధవారం రోజున ఉన్నత పాఠశాల లోని భవిత సెంటర్ నందు మండల పరిధిలోని విద్యార్థులకు ఫిజియో తెరఫిస్ట్ డాక్టర్ గంగాధర్ విద్యర్థులకు ఫిజియో థెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హనుమన్ సార్ నాగలక్ష్మి పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**మద్నూర్ ప్రభాతవార్త**
పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ధరణి పోర్టల్ రద్దు చేయాలని, ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని,పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని అన్ని నియోజకవర్గాల్లో నిరసన దీక్షలు చేస్తున్న సందర్భంగా ఈరోజు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరసన దీక్ష లో పాల్గొన్న పిసిసి డెలిగేట్ జైపాల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగారాం, పిసిసి డెలిగేట్ విఠల్ రెడ్డి,కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు గజు పటేల్, జుక్కల్ జెడ్పీటీసీ దాదా రావు పటేల్,మద్నూర్ మండల అధ్యక్షులు రమేష్, నాగ్ నాథ్ బిచ్కుంద మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్ నిజాంసాగర్ మండల అధ్యక్షులు రవీందర్, పిట్లం మండల అధ్యక్షులు హన్నండ్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఏర్గట్ల విద్యార్థుల ప్రతిభ

**ఎర్గట్ల ప్రభాతవార్త :**
నిజామాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్- 2022లో పాల్గొన్న విద్యార్థులు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని రుద్దీన్ మాట్లా డుతూ జడ్పీహెచ్ఎస్ ఎర్గట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నలు గురు విద్యార్థినిలు రుచిత, చరణ్య, సంవిద, రష్మిత పాల్గొనడం జరిగింది. వీరిలో రుచిత, చరణ్య లకు ప్రాజెక్టు చెందిన జిల్లా స్థాయి బహుమతి గెలు పొందడం జరిగింది. వీరికి భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రాజశేఖర్ గైడ్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇబ్రహీంపట్నం నరేష్, ప్రధానోపాధ్యాయులు మునిరొద్దిన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, అభినందించారు. వీరికి ప్రోత్సాహకంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీధర్ 500 రూపాయల నగదు బహుమతి అందించడం జరిగింది.

## ఎల్‌వోసీ చెక్కు అందజేత

**నందిపేట ప్రభాతవార్త:**
అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స పొందలేని ఒక వ్యక్తికి పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అండగా నిలిచి వైద్య సహాయానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక తోడ్పాటునందించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన టీ. మహేం దర్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డిని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. మహేందర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**పోతంగల్ ప్రభాత వార్త**
పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం శ్రీలక్ష్మి నరసింహ మెడికల్, అనఘా మెడికల్ అధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిపి,షుగర్ గుండె సంబంధిత మరియు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచిత మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వొచ్చిన వైద్యునికి వైస్ ఎంపీపీ గంగాధర్ పాటిల్ షలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక బొలెరో వాహనం పట్టివేత

**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని కుర్ల మంజిర నది నుండి రాత్రి వెళ్ళల్లో జోరుగా అక్రమ ఇసుక రవాణ కొనసాగుతుందని సమాచారం తో మద్నూర్ తహసీల్దార్ అనిల్ కుమార్ మంగళవారం రోజున రాత్రి కుర్ల మంజిరా నది నుండి వస్తున్న ఓ బులెరో ను మేనూర్ లో పట్టుకున్నారు. అనంతరం తహసీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణ ఎవరైనా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఆయనతో పాటు మద్నూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ మరియు విఆర్ ఏ ఉన్నారు.

## అర్థిక సహాయం అందజేత

**ఎడపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని ఠాణకలాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అయినా ఎన్ ఆర్ ఐ పాల్ద లలిత రఘుపతి రెడ్డి దంపతులు 50 వేల అర్థిక సహాయం బుధవారం అందజేశారు. విద్యార్థులకు నోట్ బుక్‌లతో పాటు ఇతర విద్యా బోధన సామాగ్రి కై తమ వంతు సహకారం అందించే భాగ్యం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో పాటు , ఉపాధ్యాయులతో మా ట్లాడారు. అంతకు ముందు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**బిక్కనూరు, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాద బీమా కార్డులను పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొమురయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మంద నర్సింలు, శ్రీనివాస్, నర్సారెడ్డి,ధర్మయ్య, సిద్ధ రాములు,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతను దర్శించుకున్న విద్యార్థులు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్ద మల్లారెడ్డి బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కామారెడ్డి జిల్లా కేంద్ర శివా రులోని ఇల్చిపూర్ గ్రామ శివారులో ఉన్న సరస్వతి ఆలయాన్ని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చేత విద్యా ర్థులచే శ్లోకాలు చదివిపించి,తీర్థ ప్రసాదాలు అందజేసి విద్యా ర్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు మాహేశ్వరి,గాయత్రి,సౌజన్యవిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల కమిటీ సమావేశం

**మద్నూర్ ప్రభాతవార్త**
మద్నూర్ మండల కేంద్రం లో నాబార్డ్ సహకారంతో నాబ్కాన్స్ ఆధ్వర్యంలో సెంట్రల్ సెక్టార్ స్కీం అమలులో భాగంగా నేడు మద్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగేష్ గారు డిడిఎం (నాబార్డ్ ),గోపాల్ క్రిష్ణ గోకుల్ ( మార్కెటింగ్ ఆఫీసర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా),డా.విజయ్ కుమార్ (వెటర్నరీ డాక్టర్), థామస్ మోడి (ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ నాబ్కాన్స్) సయ్యద్ యూసుఫ్ (కన్సల్ టెంట్ నాబ్కాన్స్)కమిటీ సభ్యులు పాల్గొన్నారు.